## 'ఉపాధి హామీ'ని సద్వినియోగం చేసుకోవాలి

డీఆర్డీవో విద్యాచందన

చింతకానిలో ఉపాధి కూలీలకు కేక్ తినిపిస్తున్న డీఆర్డీవో విద్యాచందన

చింతకాని, ఫిబ్రవరి 2 : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని పల్లె ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన అన్నారు. శుక్రవారం ఉపాధిహామీ పథకం 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. చింతకాని మండలం కొదుమూరులో ఉపాధి హామీ పనులు జరుగుతున్న స్థలంలో కేక్ కట్ చేసి కూలీలకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ ఉపాధి కూలీల సంఖ్యను పెంచి ఎక్కువమంది భాగస్వామ్యం అయ్యేలా చేయాలని కార్యదర్శులు, సిబ్బందికి సూచించారు. ఎండ తీవ్రత లేని సమయంలో పనులను కొనసాగించాలని, అడిగిన ప్రతిఒక్కరికీ పని కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో తేళ్ళూరి శ్రీనివాసరావు, ఏపీవో కోటయ్య, పంచాయతీ కార్యదర్శి కత్రోజు ఈశ్వరాచారి, టీఏ హుస్సేన్ పాల్గొన్నారు.

## 5 నుంచి ఈవీఎంల తనిఖీ ప్రక్రియ

**ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల గోదాముల పరిశీలనలో కలెక్టర్ వీపీ గౌతమ్**

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 2: ఈ నెల 5 నుంచి ఈవీఎంలను ఫస్ట్ లెవల్ చెకప్ చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. బారికెటింగ్, భద్రత తదితర ఏర్పాట్లు చేసి ఫస్ట్ లెవల్ చెకప్‌కి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈసీఐఎల్ ఇంజినీర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ నెల 5 నుంచి పది రోజుల పాటు ఈవీఎంల తనిఖీ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు చెప్పారు. అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఏవో మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పీవోఎస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలి: డీఏవో

కూసుమంచి, ఫిబ్రవరి 2 : ఎరువులు అమ్మేవారు తప్పనిసరిగా పీవోఎస్ మిషన్ ఆధారంగానే అమ్మకాలు చేయాలని, ప్రతిరోజు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ రాయాలని, అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెడతామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మల అన్నారు. కూసుమంచి మండలంలోని పలు దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. స్టాక్‌తోపాటు ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గోదాంలలో లెక్కకు మించి బస్తాలు ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఫెర్టిసైడ్స్ లైసెన్స్‌లకు పీసీలను జతపరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ విజయ్‌చంద్ర, ఏవో వాణి, డీలర్లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్నల్ మార్కుల తనిఖీలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని టెన్త్ విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల తనిఖీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఖమ్మంలోని రెజొనెన్స్ ఇన్‌ఫో, సర్వజ్ఞ పాఠశాలల్లో 10వ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన ప్రక్రియ పరిశీలనలో డీఈవో సోమశేఖరశర్మ, ఎంఈవో శ్రీనివాస్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనిఖీల బృందం బాధ్యులు విద్యార్థుల రికార్డుల పరిశీలించారు. పాఠశాల డైరెక్టర్లు రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు, కొలిపాక నీలిమ పాల్గొన్నారు. అలాగే, శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహిస్తున్న ఇంటర్నల్ తనిఖీలలో కూడా డీఈవో సోమశేఖరశర్మ పరిశీలించారు.

## ఎంపీ టికెట్ కోసం 'వీవీసీ రాజా' దరఖాస్తు

దరఖాస్తు అందజేస్తున్న వీవీసీ రాజా

చింతకాని/రఘునాథపాలెం, ఫిబ్రవరి 2 : ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం కోసం ప్రముఖ పారిశ్రామికవేత్త వంకాయలపాటి రాజా హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తు అందించారు. చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన రాజా అంచెలంచెలుగా పారిశ్రామికవేత్తగా ఎదగడంతోపాటు పలు సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనుల్లో భాగస్వాములవుతూ అందరికీ అందుబాటులో ఉంటున్నారు.

# పాలేరుకు చేరిన సాగర్ జలాలు

**ట్యాంపరింగ్ జరుగకుండా కాల్వపై కాపలా**

**తాగునీటి అవసరాలకే జలాల వినియోగం: సీఈ**

కూసుమంచి, ఫిబ్రవరి 2 : నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి వదిలిన నీరు శుక్రవారం ఉదయం పాలేరు రిజర్వాయర్‌కు చేరుకుంది. ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించే పాలేరు రిజర్వాయర్ డెడ్ స్టోరేజికి చేరుకున్న విషయం తెలిసిందే. దీంతో బుధవారం సాయంత్రం సాగర్ నుంచి 5,400 క్యూసెక్కుల నీటిని పాలేరుకు వదిలారు. శుక్రవారం ఉదయం పాలేరుకు 600 క్యూసెక్కులు చేరుకోగా శనివారం మధ్యాహ్నం వరకు 3,500 క్యూసెక్కుల వరకు వస్తాయని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. కేవలం తాగునీటికి మాత్రమే నీటిని వాడాలనే కఠినమైన నిబంధన పెట్టారు. దీంతో సాగర్ ఎడమ కాలువ మొదటి నుంచి 135 కిమీ వద్ద గల పాలేరు రిజర్వాయర్ ఇన్‌ఫ్లో నాయకన్‌గూడెం వరకు ఉన్న ప్రాంతంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో నీటిని వదులుతున్నారు. పాలేరు ఇన్‌ఫాల్‌ను నాయకన్‌గూడెం వద్ద ఇరిగేషన్ ఈఈ మంగలపుడి వెంకటేశ్వర్లు, డీఈ రమేశ్‌రెడ్డి పరిశీలించారు.

**కాలువపై కాపలా..**

సాగర్ నుంచి పాలేరు వరకు గల సాగర్ ఎడమ కాలువపై తూములు, షర్టర్లు, మైనర్లు, మేజర్ల వద్ద ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేశారు. ఎక్కడా ట్యాంపరింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. సుమారు 10రోజులపాటు 1.50 టీఎంసీల నీటిని పాలేరుకు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఈ నీటిని వేసవి వరకు కేవలం తాగునీటి అవసరాలకు వాడనున్నారు. శుక్రవారం పాలేరు రిజర్వాయర్ నీటిమట్టం 10.5 అడుగులు కాగా సాగర్ జలాలు వస్తుండడంతో వారంరోజుల్లో 20 అడుగుల వరకు చేరనున్నది.

సాగర్ కాలువకు జలకళ

**ప్రతి నీటిబొట్టు విలువైనదే : సీఈ విద్యాసాగర్**

ప్రాజెక్టుల్లో నీటికొరత ఉన్నందున కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే నీటిని వినియోగించాలని చీఫ్ ఇంజినీర్ విద్యాసాగర్ కోరారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, రైతులు సహకరించాలని పేర్కొన్నారు. ప్రతి నీటిబొట్టు చాలా విలువైనదిగా చూడాలని సూచించారు. కాలువపై ఎక్కడా ట్యాంపరింగ్ జరుగకుండా ఇరిగేషన్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఎంపీ నామాను కలిసిన మధిర ప్రజాప్రతినిధులు

మధిర, ఫిబ్రవరి 2 : ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావును న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో మధిర బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకుల బృందం శుక్రవారం కలిశారు. విజ్ఞాన సముపార్జన నిమిత్తం న్యూఢిల్లీ పర్యటనకు వెళ్లిన వారితో ఎంపీ నామా కొంత సమయం ఇష్టాగోష్టి నిర్వహించారు. సమస్యలు, అభివృద్ధి, రాజకీయాలపై ఆసక్తికరమైన చర్చ జరిపారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని నామా భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంబంధించి వినతిపత్రాలు అందజేశారు.

ఎంపీ నామా నాగేశ్వరరావుతో ప్రజాప్రతినిధులు

# పదవీ విరమణ చేసిన సర్పంచ్‌లకు సన్మానం

ముదిగొండ, ఫిబ్రవరి 2 : ముదిగొండ సర్పంచ్, పాలకవర్గాన్ని శుక్రవారం గ్రామస్తులు సన్మానించారు. ముదిగొండలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు మందరపు లక్ష్మి, మందరపు యర్రవెంకన్నను అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. సర్పంచ్ సేవలు మరువలేనివని అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై రామారావు, ఎంపీడీవో అశోక్, ఏవో రాధ పాల్గొన్నారు.

వీ.ఎం.బంజరలో..

పెనుబల్లి, ఫిబ్రవరి 2: మండలంలోని వీఎం.బంజర మొదటి సర్పంచ్ భూక్యా పంతులి పదవీకాలం ముగిసిన సందర్భంగా గ్రామస్తులు శుక్రవారం సన్మానించారు. నాయకులు వంగా గిరిజాపతి, భూక్యా ప్రసాద్, వేముల నరసింహారావు, వంగా చంద్రశేఖర్, గోదా శ్రీను, మరీదు చంద్రశేఖర్, చిన్నపండు, గుంగి పాల్గొన్నారు.

కారేపల్లిలో..

కారేపల్లి, ఫిబ్రవరి 2: కారేపల్లి సర్పంచ్ ప్రవంతిని శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో సీఐ బి.తిరుపతిరెడ్డి, ఎంపీడీవో ఎం.చంద్రశేఖర్ సన్మానించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

తాడిపూడిలో..

వైరా రూరల్, ఫిబ్రవరి 2: మండలంలోని తాటిపూడి పంచాయతీ పాలకవర్గాన్ని, ప్రత్యేకాధికారి పవన్‌ను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం సన్మానించింది. నాయకులు జవ్వాజి నాగరాజు, జయరాజు, తాతా నిర్మల, జావా వెంకటేశ్వర్లు, జవ్వాజి కృష్ణయ్య, పెద్ద వెంకులు, పాపగంటి వెంకటేశ్వర్లు, బాబురావు పాల్గొన్నారు.

ముదిగొండ: సర్పంచ్ దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

**గోల్‌తండాలో**

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 2 : మండలంలోని గోల్‌తండా సర్పంచ్ బానోత్ రంగా, వార్డు సభ్యులను శుక్రవారం గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో పంచాయతీ పాలకవర్గం గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేసినట్లు తెలిపారు.

విద్యార్థినులను అభినందిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

**సౌతిండియా సైన్స్‌ఫెయిర్‌లో**

## 'రెజొనెన్స్ శ్రీనగర్' విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2: సౌతిండియాస్థాయిలో బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో నగరంలోని రెజొనెన్స్ శ్రీనగర్ పాఠశాల విద్యార్థినులు శ్రీవల్లి, గాయత్రి ప్రతిభ కనబర్చి తృతీయ స్థానం కైవసం చేసుకున్నట్లు పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నూతన కలెక్టరేట్‌లో కలెక్టర్ వీపీ గౌతమ్ ఆ విద్యార్థినులకు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా అభినందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ విద్యార్థినులు ఇంత చిన్న వయసులోనే సైంటిఫిక్ ఆలోచనలతో జిల్లాకు గౌరవం తీసుకొచ్చారని అన్నారు. బేబీ మానిటరింగ్ సిస్టమ్‌తో ఎంతోమంది తల్లిదండ్రులు తమ శిశువులను పర్యవేక్షించుకునే గొప్ప సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సెన్సార్లను కనిపెట్టారని అభినందించారు. అనంతరం డీఈవో సోమశేఖరశర్మ, ప్రిన్సిపాల్ ప్రసన్నరావు, ఉపాధ్యాయులు హరిబాబు, హరికృష్ణలు కూడా విద్యార్థినులను అభినందించారు.

## '16న గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మె'

మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

ఖమ్మం, ఫిబ్రవరి 2: ఈ నెల 16న జరుగనున్న గ్రామీణ భారత్ బంద్‌ను, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని వివిధ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. భారత్ బంద్ విజయవంతం కోసం నగరంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. జిల్లాస్థాయిలో అఖిలపక్ష కార్మిక సంఘాల సదస్సును ఈ నెల 5న ఖమ్మంలోని మంచికంటి భవన్‌లో నిర్వహించనున్నట్లు చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ నెల 16న దేశవ్యాప్త గ్రామీణ బంధుతోపాటు పారిశ్రామిక సమ్మె నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, బీఆర్‌టీయూ, ఐఫ్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం

బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

వైరా టౌన్, ఫిబ్రవరి 2: కేంద్ర బడ్జెట్ ప్రతులను తెలంగాణ రైతు సంఘం, రైతు కూలీ సంఘం, తెలంగాణ రైతు సంఘం నాయకులు శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో దహనం చేశారు. సామాన్యులు, రైతులకు సంబంధించిన సబ్సిడీల్లో కోత విధించడాన్ని నిరసిస్తూ వారు ఈ కార్యక్రమం నిర్వహించారు. బొంతు రాంబాబు, కె.అర్జున్‌రావు, పైడిపల్లి సాంబశివరావు, పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, సంక్రాంతి నర్సయ్య, యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, నాగేశ్వరరావు, మమేష్, చిట్టోజు నాగేశ్వరరావు, అశోక్, బాబు, శిరీష పాల్గొన్నారు.

## ఉపకార వేతనాల దరఖాస్తుకు గడువు పెంపు: డీడీ

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 2: పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేసుకునేందుకు అర్హతగల విద్యార్థులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని ఎస్సీ సంక్షేమ శాఖ డీడీ కస్తాల సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరంలో పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాలు పొందేందుకు జిల్లాలోని ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగుల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హతల ప్రకారంగా పోస్టుమెట్రిక్ కోర్సులు చదువుతున్న ఫ్రెష్, రెన్యువల్ అర్హత కలిగిన విద్యార్థులు తమ వివరాలను https://telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో మార్చి 31లోగా నమోదు చేసుకోవాలని సూచించారు.

## 14 కిలోల గంజాయి పట్టివేత

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 2 : మండలంలోని సుబ్లేడు క్రాస్‌రోడ్ వద్ద శుక్రవారం 14 కిలోల గంజాయిని తిరుమలాయపాలెం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన విఠువిటల్‌రావు, సచిన్‌కాంతట్రోమ్రో ఇద్దరు భద్రాచలం ప్రాంతంలో సేకరించిన గంజాయిని బ్యాగుల ద్వారా లారీలు, ఆటోల్లో ప్రయాణిస్తూ హైదరాబాద్ తరలిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని సుబ్లేడు క్రాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా కనిపించిన ఈ ఇద్దరిని పట్టుకొని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెళ్లి బ్యాగులను తనిఖీ చేయగా 14 కిలోల గంజాయి పట్టుబడింది. ఘటనా స్థలాన్ని కూసుమంచి సీఐ జితేందర్ పరిశీలించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## టేబుల్ టెన్నిస్ పోటీలకు 'న్యూరిడ్జ్' విద్యార్థి

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2: నగరంలోని న్యూరిడ్జ్ పాఠశాల విద్యార్థి పరిటాల జ్వలిత్ జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ కాపూరి పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం డీఈవో సోమశేఖరశర్మ ఆ విద్యార్థిని అభినందించారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**CHANGE OF NAME**

I, **VOREM SWAROOP KUMAR** (Old Name) S/o, **AGAIAH,** R/o. H.No. BC-66, 7th Lane, Writer Basthi, Kothagudem Town, Bhadradri Kothagudem Dist. Telangana State, Hereby change my Name as **VORAM SWAROOP KUMAR** (New Name) S/o. **AGAIAH** (New Name) for all purpose.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## నేటి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

మామిళ్ల గూడెం, ఫిబ్రవరి 2: రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో శనివారం నిర్వహించే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. స్థానిక పటేల్ స్టేడియంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ మెగా జాబ్ మేళాలో 65కి పైగా కంపెనీలు భాగస్వామ్యమై 5 వేలకు పైగా ఉద్యోగాలకు ఉద్యోగాలను అందించనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాల కోసం 88867 11991, 96423 33668 నంబర్లలో సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోచ్చన్నారు.

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 2: సత్తుపల్లి పట్టణం, మండలంలోని కల్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులు 64 మందికి చెక్కులను ఎమ్మెల్యే మట్టా రాగమయి శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**పెనుబల్లిలో..**

పెనుబల్లి, ఫిబ్రవరి 2: మండలంలోని 29 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మట్టా రాగమయి శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో అందించారు. ఎంపీపీ లక్కినేని అలేఖ్య, తహసీల్దార్ ప్రతాప్, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

**వేంసూరులో..**

వేంసూరు, ఫిబ్రవరి 2: మండలంలోని 47 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మట్టా రాగమయి శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోక్‌చక్రవర్తి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ఎంఏ రాజు, డీటీ కరుణశ్రీ పాల్గొన్నారు.

## టీజీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడిగా గోపి

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2: తెలంగాణ గవర్నమెంట్ కాలేజెస్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీజీటీఏ) రాష్ట్ర అధ్యక్షుడిగా నగరంలోని ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ ప్రభుత్వ కళాశాల అర్థశాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్.గోపి ఎన్నికైనట్లు యూనియన్ యూనిట్ ప్రెసిడెంట్ రవీంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు.

## ఈజీఎస్ ఉద్యోగుల సంబురాలు

కూసుమంచి, ఫిబ్రవరి 2 : రాష్ట్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ ఉపాధిహామీ సిబ్బందికి పే స్కేల్ ఇవ్వడం పట్ల పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని ఎంపీడీవోలు, ఈజీఎస్ సిబ్బంది మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేక్ కట్ సంబురాలు చేసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు సీతక్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు రమాదేవి, జమలారెడ్డి, ఏపీవోలు అప్పారావు, సునీత, శ్రీదేవి, నర్సింహారావు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌బీఐటీలో 224 మందికి 'ఎప్ట్రానిక్స్' ప్లేస్‌మెంట్స్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2: నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎప్ట్రానిక్స్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్లేస్‌మెంట్స్‌లో 224 మంది విద్యార్థులు పాల్గొన్నారని వివరించారు. కరస్పాండెంట్ ధాత్రి పాల్గొన్నారు.

## 11, 12 తేదీల్లో టీపీటీఎఫ్ మహాసభలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2: ఈ నెల 11, 12 తేదీల్లో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు మనోహర్ రాజు, విజయ్ కోరారు. ఖమ్మంలోని సంఘం జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 2 : మండలంలోని కరుణగిరిలో పీఎస్ఆర్ యూత్ నాయకుడు మహేశ్ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ప్రారంభమైంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు.

## కరపత్రం ఆవిష్కరణ

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించనున్న అప్లికేషన్స్ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ మాథమేటిక్స్ అనే అంశంపై చేపట్టే సెమినార్‌కు సంబంధించి కరపత్రాన్ని కలెక్టర్ వీపీ గౌతమ్ శుక్రవారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు.

## డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాల పంపిణీ

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 2: మండలంలోని గౌరిగూడెం గ్రామంలో 30, రేగళ్ల పాడులో 20 డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులక పట్టాలను ఎమ్మెల్యే మట్టా రాగమయి శుక్రవారం అందించారు. ఆర్డీవో అశోక్‌చక్రవర్తి, తహసీల్దార్ యోగేశ్వరరావు, ఎంపీపీ దొడ్డా హైమావతి, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్మన్ తోట సుజలారాణి పాల్గొన్నారు.

## చిన్నకట్టుగూడెంలో వైద్య శిబిరం

కారేపల్లి, ఫిబ్రవరి 2: మండలంలోని చిన్నకట్టుగూడెం గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని పేరుపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ బి.మాధవి నిర్వహించారు. సిబ్బంది విజయలక్ష్మి, కృష్ణవేణి, పొదెం నాగమణి, సైదమ్మ పాల్గొన్నారు.

## రేపటి బీఆర్ఎస్ సమావేశం వాయిదా

వైరా టౌన్, ఫిబ్రవరి 2: వైరాలో ఈ నెల 4న జరగాల్సిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం వాయిదా పడిందని ఆ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశ తదుపరి తేదీని పార్టీ నేత బానోత్ మదన్‌లాల్ ప్రకటిస్తారని పేర్కొన్నారు.

## రేపు సీఓఈ పరీక్ష

పెనుబల్లి, ఫిబ్రవరి 2: సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ప్రవేశానికి ఈ నెల 4న ఉదయం 10.00 గంటలకు అడవిమల్లెల గురుకుల పాఠశాలలో పరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ ఎం.రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు లంకాసాగర్ క్రాస్ రోడ్డు వద్ద దిగాలని, అక్కడి నుంచి నాలుగు కి.మీ. ప్రయాణిస్తే అడవిమల్లెల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల వస్తుందని వివరించారు.

## 'అటవీ' భూముల పంపిణీకి వినతి

సత్తుపల్లి, ఫిబ్రవరి 2: రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థను రద్దు చేసి, దాని కింద ఉన్న భూములను పేదలకు పంచాలని కోరుతూ తహసీల్దార్, ఎఫ్‌డీవోలకు సామాజిక కార్యకర్త క్రాంతి శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఆదివాసీ నాయకులు సోయం బాబురావు, తాండ్ర బుచ్చిబాబు, కారం వెంకటేష్ పాల్గొన్నారు.

## సంక్షిప్తం

### 'ప్రియదర్శిని'లో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 2 : మండలంలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రాంగణ నియామకాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరికి చెందిన ఎప్ట్రానిక్స్ సొల్యుషన్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ఆర్ మేనేజర్ మాధవి విద్యార్థినులకు రౌండ్ల వారీగా ప్లేస్మెంట్ టాక్ ద్వారా అవగాహన కల్పించారు. 185 మంది విద్యార్థినులు రాత పరీక్షకు హాజరుకా